JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 251 మంగళవారం, సెప్టెంబర్ 29 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# సాగర సునామీలో కొట్టు మిట్టాడుతున్న మహిళా శిశు సంక్షేమ శాఖ..?

- 2022 లో మొదలైన సాగరం ప్రస్థానం
- ఆర్ జె డి కార్యాలయం లో 2022 నుండి తిష్ఠ
- ఒక ఉద్యోగి చుట్టూ పెరుగుతున్న ప్రభావంపై సిబ్బందిలో చర్చ..
- దీర్ఘకాలిక డిప్యూటేషన్‌పై ఉన్నతాధికారుల దృష్టి ఎప్పుడు?
- 'సాగర లీలల' కు తెరపడేనా ? అని ఎదిరి చూస్తున్న ఉద్యోగులు




**వరంగల్ ఉమ్మడి జిల్లా జోర్దార్ నిఘా విభాగం**

మహిళా శిశు సంక్షేమ శాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో ఓ ఉద్యోగి వ్యవహారశైలిపై కొంతకాలంగా ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. సాధారణ ఉద్యోగి హోదాలో ఉన్న వ్యక్తికి కార్యాలయంలోని కీలక వ్యవహారాల్లో అసాధారణ ప్రాధాన్యం లభిస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అసలు ఆయనకు అప్పగించిన బాధ్యతలు ఏమిటి? అధికారికంగా ఉన్న పరిధికి మించి ఏమైనా బాధ్యతలు నిర్వహిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సదరు ఉద్యోగి చాలాకాలంగా ఒకే కార్యాలయంలో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్నారన్న చర్చ కూడా ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిప్యూటేషన్‌కు నిర్దిష్ట కాలపరిమితి, పొడిగింపులకు అనుమతులు ఉంటాయి. అలాంటప్పుడు ఇంతకాలం ఒకే చోట కొనసాగడానికి ఎలాంటి ఉత్తర్వులు జారీ అయ్యాయి? ఎవరి అనుమతితో కొనసాగుతున్నారు? ఆయన డిప్యూటేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు శాఖ రికార్డుల్లో ఉన్నాయా? అన్నది స్పష్టత రావాల్సిన అంశంగా మారింది.ఇదే సమయంలో కార్యాలయంలో కొన్ని ఫైళ్లు, పరిపాలనా వ్యవహారాలు సదరు ఉద్యోగి సూచనలకు ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే ముందుకు సాగుతున్నాయన్న అభిప్రాయాలు సిబ్బంది నుంచి వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా నిర్ణయం తీసుకునే అధికారం ఎవరికి ఉన్నప్పటికీ, ఒక ఉద్యోగి అభిప్రాయం కీలకంగా మారడానికి కారణమేంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆయనకు ప్రత్యేకంగా ఏదైనా అధికారిక బాధ్యత అప్పగించి ఉంటే దానికి సంబంధించిన ఉత్తర్వులు ఏమిటో వెల్లడించాల్సిన అవసరం ఉంది.ఆర్జేడీ పరిధిలోని జిల్లాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యవహారాల్లోనూ సదరు ఉద్యోగి ప్రభావం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి సిబ్బందికి సూచనలు చేసే అధికారం ఆయనకు ఉందా? ఉంటే ఏ హోదా లేదా ఉత్తర్వుల ఆధారంగా ఆ బాధ్యత నిర్వహిస్తున్నారు? లేకుంటే అలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అనే ప్రశ్నలకు శాఖ ఉన్నతాధికారుల నుంచి సమాధానం రావాల్సి ఉంది.అధికారిక తనిఖీలు, విచారణలు లేదా ఇతర పర్యటనల సందర్భంగా సదరు ఉద్యోగికి ప్రత్యేక వసతి, భోజనం తదితర ఏర్పాట్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నిజంగా ఇలాంటి ఏర్పాట్లు జరిగితే వాటికి శాఖాపరమైన అనుమతులు ఉన్నాయా? ఖర్చులు ఎవరు భరిస్తున్నారు? ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవి సమర్థించదగినవేనా? అన్న అంశాలపై రికార్డులను పరిశీలిస్తే వాస్తవం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

సదరు ఉద్యోగి వ్యవహారశైలిపై గతంలోనూ అభ్యంతరాలు లేదా వార్తా కథనాలు వచ్చినట్లు సమాచారం. అయితే వాటిపై శాఖ ఉన్నతాధికారులు ఏమైనా విచారణ చేపట్టారా? చేపట్టి ఉంటే నివేదికలో ఏం తేలింది? ఏమైనా చర్యలు తీసుకున్నారా? అన్న వివరాలు మాత్రం స్పష్టంగా తెలియాల్సి ఉంది. గత ఆరోపణలు పరిష్కారం కాకుండానే ఇదే తరహా చర్చలు కొనసాగుతున్నాయంటే, వాటిపై మరోసారి సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఒక ప్రభుత్వ కార్యాలయంలో వ్యక్తిగత ప్రభావం కంటే అధికారిక హోదా, విధులు, నిబంధనలు, బాధ్యతలకే ప్రాధాన్యం ఉండాలి. ఒక ఉద్యోగి చుట్టూ అధికారం కేంద్రీకృతమైందన్న భావన సిబ్బందిలో ఏర్పడితే అది కార్యాలయ పరిపాలనా విధానంపైనే ప్రశ్నలు లేవనెత్తుతుంది. అందుకే సదరు ఉద్యోగి డిప్యూటేషన్ కాలం నుంచి ఆయన నిర్వహిస్తున్న విధులు, ఫైళ్ల వ్యవహారాల్లో పాత్ర, జిల్లాల సిబ్బందితో వ్యవహరించే పరిధి, అధికారిక పర్యటనల్లో జరుగుతున్న ఏర్పాట్ల వరకు అన్ని అంశాలను ఉన్నతాధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆరోపణల్లో వాస్తవం ఎంత, అపోహలు ఎంత అన్నది తేల్చి అధికారికంగా స్పష్టత ఇస్తేనే ఆర్జేడీ కార్యాలయంలో నెలకొన్న సాగర లీలల కు తెరపడే అవకాశం ఉందా అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఆర్ జె డీ అధికారి పట్టించుకొని డిప్యూటేషన్ క్యాన్సల్ చేసి సిబ్బందిని కాపాడాలని కోరుతున్నారు

## ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం

# సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించిం ది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసియా క్రీడాల్లో (సోమవాం౦ం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది.

## కరెంట్ కొరతపై

# రాజకీయ దుమారం




**హైదరాబాద్:** దేశంలో విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై రాజకీయ చర్చ కొనసాగుతున్న వేళ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి పశ్చిమ బెంగాల్ పర్యటన చేపట్టారు. విద్యుత్ కొరతకు సంబంధించి ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను బీజేపీ వర్గాలు ఖండిస్తుండగా.. తక్కువ రుతుపవనాల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం వల్ల విద్యుత్ రంగంపై అదనపు ఒత్తిడి ఏర్పడిందని కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో థర్మల్ పవర్ ప్లాంట్లకు అవసరమైన బొగ్గు సరఫరాను నిరంతరాయంగా కొనసాగించడం కీలకంగా మారింది. విద్యుత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతోందని కేంద్ర వర్గాలు వెల్లడిస్తున్నాయి. బొగ్గు లభ్యత, సరఫరా వ్యవస్థ, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్లాంట్ల పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సెప్టెంబర్ 28న కోల్‌కతాలో ఎజూ, అల్యూమినియం, సంబంధించిన సమీక్షా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 29న ఉదయం బొగ్గు సమీక్షా సమావేశంలో పాల్గొని సరఫరా, ఉత్పత్తి పరిస్థితులపై అధికారులతో చర్చించనున్నారు. అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారు.విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంలో థర్మల్ విద్యుత్ కీలకంగా ఉన్న నేపథ్యంలో.. బొగ్గు సరఫరా వ్యవస్థపై కేంద్రం దృష్టి పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. వర్షపాతం, జలాశయాల్లో నీటి లభ్యత వంటి అంశాలు జలవిద్యుత్ ఉత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి సమీక్షలు విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై కేంద్రం అనుసరిస్తున్న విధానానికి సంబంధించిన తాజా పరిస్థితులను వెల్లడించే అవకాశం ఉంది.

# బదిలీలు లేకే అక్రమాలకు ఊతమా?

- పుష్కర కాలంగా ఒకే చోట ఏవోలు, ఏడీఏలు.
- నకిలీ ఎరువులు, నిషేధిత గడ్డిమందులపై వరుసగా కేసులు

**(హైదరాబాద్ జోర్దార్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)**




వ్యవసాయ శాఖలో కొందరు ఏవోలు, ఏడీఏలు పుష్కర కాలంగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారుల బదిలీలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీర్ఘకాలంగా ఒకే చోట అధికారులు కొనసాగుతుండటంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థపై ప్రభావం పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నకిలీ ఎరువులు, నిషేధిత గడ్డిమందుల విక్రయాలు వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.ఖమ్మం జిల్లాలో నకిలీ ఎరువుల విక్రయాలు బయటపడినట్లు సమాచారం. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో నిషేధిత గడ్డిమందు విక్రయాలు పోలీసు, విజిలెన్స్ అధికారుల దాడుల్లో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మరో జిల్లాలో నిషేధిత గ్లైఫోసేట్ గడ్డిమందు విక్రయాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు సమాచారం. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ నకిలీ ఎరువులు, నిషేధిత పురుగుమందుల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కల్తీ ఎరువులు, నకిలీ పురుగుమందులు, నిషేధిత గడ్డిమందుల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్ల వరకు ఉండొచ్చన్న అంచనాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ మొత్తం అంచనాకు సంబంధించి అధికారిక గణాంకాలు వెల్లడించాల్సి ఉంది.ఈ పరిణామాల నేపథ్యంలో వ్యవసాయ శాఖలో దీర్ఘకాలంగా ఒకే స్థానంలో పనిచేస్తున్న ఏవోలు, ఏడీఏలను బదిలీ చేయాలన్న డిమాండ్ బలపడుతోంది. ఒకే ప్రాంతంలో సంవత్సరాల తరబడి అధికారులు కొనసాగడం వల్ల స్థానికంగా పరిచయాలు పెరగడంతోపాటు, అక్రమాలను అడ్డుకోవడంలో పర్యవేక్షణ లోపాలు తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కొందరు అధికారుల అండదండలతోనే అక్రమ ఎరువులు, నిషేధిత పురుగుమందుల వ్యాపారం సాగుతోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. వెలుగులోకి వస్తున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖలో దీర్ఘకాలంగా ఒకే స్థానంలో పనిచేస్తున్న అధికారులపై సమీక్ష నిర్వహించి, అవసరమైన చోట బదిలీలు చేపట్టాలని రైతు వర్గాలు కోరుతున్నాయి. బదిలీలతో పాటు నకిలీ ఎరువులు, నిషేధిత గడ్డిమందులు, పురుగుమందుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు, అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులపై మరియు వాటికి సహకరించినట్లు తేలితే సంబంధిత అధికారులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే

# ఊరుకునేది లేదు



**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్‌కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు. ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలితరాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫోటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్?కు పంపాలని రైతులకు సూచించారు. బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.

# భగత్‌సింగ్ జయంతి సందర్భంగా
## చిత్రలేఖన పోటీలు




**హుజురాబాద్ జోర్ధార్ ప్రతినిధి:**భగత్‌సింగ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.
ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జి. సాంబరాజు, జి. హర్షవర్ధన్, పి. శ్రీరామ్, కె. లహరికి శంకర్ నారాయణ డిక్షనరీలను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు వి. రాధారాణి అందజే శారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భగత్‌సింగ్ విప్లవ చరిత్రను వివరించారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రిటైర్డ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజోలిలో 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం



**రాజోలి,జోర్దార్ ప్రతినిధి:** రాజోలి పాఠశాలలో సర్పంచ్ , ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ఆధ్వర్యంలో 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. రక్త గ్రూపు, హిమోగ్లోబిన్ శాతం, కంటి చూపు, దంత ఆరోగ్యం తదితర పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.
విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని, పరిశుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు.

# విద్యార్థులతో వెళ్తున్న బస్సు బోల్తా

**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**సేలం నుంచి హైదరాబాద్‌కు 37 మంది విద్యార్థులతో వెళు_తున్న ప్రైవేట్ స్కూల్ బస్సు సోమవారం ఉదయం మానవపాడు మండలం బోరవెల్లి సమీపంలో ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారి-44పై ఉదయం 6 గంటల సమయంలో బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. క్షతగాత్రులను అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య డిమాండ్ చేశారు.హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరారు. ముదిరాజ్‌లకు బీసీ-ఏలో స్థానం కల్పించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉన్నారని, తమ డిమాండ్ల సాధన కోసం పోరాడు తామని సమ్మయ్య తెలిపారు.



# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**శాంతినగర్,(జోర్దార్ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా శాంతినగర్‌లోని బోధిని జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నినాదాలు చేశారు.
కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్‌లో
## యువకుడి దారుణ హత్య

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణ శివారులోని పెద్దపాపయ్యపల్లి గ్రామ పరిధిలో ఎస్సారెస్పీ కెనాల్‌లో వడిగి రాకేష్ (32) అనే యువకుడు ఆదివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. కమలాపూర్ మండలం ఉప్పులపల్లికి చెందిన రాకేష్‌ను అదే గ్రామానికి చెందిన సమీప బంధువు అంబరగొండ ప్రశాంత్ పథకం ప్రకారం హుజురాబాద్‌కు రప్పించి, ఓ డాబాలో మద్యం తాగించిన అనంతరం కెనాల్ వద్ద కత్తితో హత్య చేసి కాలువలో పడేసినట్లు పోలీసులు, గ్రామస్తుల ద్వారా తెలిసింది.రాకేష్‌కు ప్రశాంత్ భార్యతో వివాహేతర సంబంధం ఉందనే ఆరోపణలపై గతంలో గ్రామంలో పలుమార్లు పంచాయతీలు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే హత్య జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రశాంత్ పోలీసులకు లొంగిపోయినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ పోలీసులు ధ్రువీకరించ లేదు. హత్యలో మరెవరైనా పాల్గొన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు
## విశ్వ కళ విభూషణ్ అవార్డు




**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:**హుజురాబాద్‌కు చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షుడు, ప్రజాకవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌ను ఆయన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు, సాహిత్య రచనలకు గుర్తింపుగా అంతర్జాతీయ స్థాయి విశ్వ కళ విభూషణ్ అవార్డుకు ఎంపిక చేశారు.హనుమ కొండ బస్టాండ్ సమీపంలోని జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంస్థల వ్యవస్థాపకుడు పోలోజు రాజ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు సత్యం గౌడ్‌ను ఘనంగా సన్మానించి, పట్టు శాలువా కప్పి మెడల్, గురు కిరీటం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం గౌడ్ ఆధ్యాత్మిక, సామాజిక సేవలు అభినందనీ యమన్నారు. సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన సును అదుపులో ఉంచుకుని మానవతా విలువలను కాపాడాలని సూచించారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారులు, కవులు, రచయితలు, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖో-ఖోలో బ్రైట్ స్టార్ విద్యార్థుల సత్తా



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిది:**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఖో-ఖో పోటీల్లో బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చిన్నతాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్-14 బాలుర ఖో-ఖో పోటీల్లో, మేడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్-17 బాలుర ఖో-ఖో పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు.విజేత విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ జె.పి. ఎస్తేర్, అకాడమిక్ డైరెక్టర్ పి. దివ్యజ్యోతి విద్యార్థులను, పీఈటీలను అభినందించారు. చదువుతో పాటు క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడ తాయని వారు పేర్కొన్నారు.

## అధికారులపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**వాణిజ్య పన్నుల శాఖలో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా ఎం. రఘునందన్‌రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన ఫైళ్లను పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే శాఖలోని అడిషనల్ కమిషనర్, ఇతర అధికారులు ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.శాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవాలని, అధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదని ముజాహిద్ హుస్సేన్ సూచించారు.



# టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
## నూతన కమిటీ ఎన్నిక

**హసన్‌పర్తి,జోర్ధార్ ప్రతినిధి:**టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హసన్‌పర్తి 22వ వార్షికోత్సవ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడికందుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ గిరిబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శీలం పార్థసారధి,మారం స్వరూప, కోశాధికారిగా గూడూరు లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడిగా వల్లాల సదానందం, సహాయ కోశాధికారిగా ఆడెపు కేదారి ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా మేకల రామయ్య, ఓ. నరేందర్, వేల్పుల ఓదేలు,తాళ్లపల్లి విద్యాసాగర్,మొడెం ఐలయ్య,వెల్గటి సహోదరరెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులను,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు.



# లారీ--ఆటో ఢీ..
## ముగ్గురు మహిళలు మృతి

**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:**మంచిర్యాల సమీపంలోని సీసీ కార్నర్--నస్పూర్ జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ--ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురు మహిళలు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మందమర్రి మండలం పొన్నారం, గుడిపల్లి గ్రామాలకు చెందినవారిగా గుర్తించారు.మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేసేందుకు ఏడుగురు మహిళలు ఆటోలో వెళ్తుండగా నస్పూర్ గేటు వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో మంచిర్యాల నుంచి జైపూర్ వైపు వెళ్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో నుజ్జునుజ్జయింది.ప్రమాదంపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.25 వేలు, క్షతగాత్రులకు రూ.10 వేల చొప్పున తక్షణ సాయం అందించనున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కూడా ఘటనపై సంతాపం వ్యక్తం చేసి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఎస్సై జగదీశ్వరెడ్డికి
## తుడుం దెబ్బ నాయకుల సన్మానం




**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**నెన్నెల పోలీస్ స్టేషన్ ఎస్సై జగదీశ్వరెడ్డిని ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సైని కోరారు. అవగాహన లేక పలువురు కేసుల్లో ఇరుక్కుంటున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నెన్నెల మండల అధ్యక్షుడు మానేపల్లి బీమయ్య,కొద్దని బుచ్చయ్య,జిల్లా ప్రచారకర్త అష్టి చందు, గోలిశెట్టి శ్రీకాంత్,ఎరిగేటి రాజకుమార్, పసుల రవి, సతీష్,మహిళా నాయకురాలు ఈగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు
## చర్యలు చేపట్టాలి

**కాజీపేట జోర్దార్ ప్రతినిధి:**ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు.కాజీపేట మండలం మడికొండ గ్రామంలో క్రైస్తవ,ముస్లిం మతస్తుల కు స్మశాన వాటికల కేటాయింపునకు ప్రతిపాదించిన స్థలాన్ని సోమవారం ఆమె పరిశీలిం చారు.
స్థల విస్తీర్ణం, ప్రభుత్వ భూముల వివరా లను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటికకు అవసరమైన స్థల, రికార్డుల పరిశీలన పూర్తి చేసి నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్డీఓ వెంకటేష్,తహసీల్దార్ రాజును ఆదేశించారు. ప్రభుత్వ భూముల చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
మంగళవారం,
సెప్టెంబర్ 29 2026


# కేయూ పార్ట్‌టైం నియామకాల్లో గందరగోళం!

- నోటిఫికేషన్‌లో లేని ఈ.డబ్ల్యూ.ఎస్ రోస్టర్‌కు ఇంటర్వ్యూ ఎలా నిర్వహించారు?
- ఎస్టీ కేటగిరీలో రెండు ఖాళీలకు ఒక్కరే ఎంపిక.. మరో పోస్టు ఎందుకు భర్తీ చేయలేదు?
- అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?







**జోర్దార్ వరంగల్ ప్రతినిధి:** కాకతీయ విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగంలో పార్ట్‌టైం అధ్యాపకుల నియామక ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. నోటిఫికేషన్‌లో పేర్కొనని ఈ.డెబ్ల్యూ.ఎస్ కేటగిరీకి చెందిన అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవడం, అదే క్రమంలో ఎస్టీ కేటగిరీలో రెండు ఖాళీలు ఉండగా ఒక్క పోస్టునే భర్తీ చేయడం వంటి పరిణామాలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. నియామక ప్రక్రియలో పారదర్శకత, రోస్టర్ అమలు, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జోర్దార్ వరుస కథనాలకు శ్రీకారం చుట్టింది.

**నోటిఫికేషన్‌లో ఎనిమిది పోస్టులు.. రోస్టర్‌లో లేని ఈ.డబ్ల్యూ.ఎస్ ఎక్కడి నుంచి వచ్చింది?...**

భౌతిక శాస్త్ర విభాగంలో ఎనిమిది పార్ట్‌టైం అధ్యాపక పోస్టుల భర్తీకి 2026 ఫిబ్రవరి 18న నోటిఫికేషన్ విడుదలైంది. కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి ఆమోదంతో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. బ్యాక్‌లాగ్, క్యారీ ఫార్వర్డ్ రోస్టర్ పాయింట్లను అందులో పొందుపరిచి, అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నోటిఫికేషన్‌లోని బీసీ – సీ, ఎస్సీ.జీ రోస్టర్ పాయింట్లకు దరఖాస్తులు రాలేదు. ఎస్టీ కేటగిరీలో రెండు పోస్టులకు ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, నోటిఫికేషన్‌లో పేర్కొనని ఈ.డబ్ల్యూ.ఎస్ కేటగిరీ నుంచి ఒక దరఖాస్తు రావడం, ఆ అభ్యర్థిని ఎంపిక ప్రక్రియలోకి తీసుకోవడం ఇప్పుడు ప్రధాన వివాదంగా మారింది.

అసలు నోటిఫికేషన్‌లో లేని కేటగిరీకి చెందిన దరఖాస్తును ఎవరు స్వీకరించారు? దరఖాస్తుల పరిశీలనలో ఆ అభ్యర్థిని ఎవరు అర్హుడిగా గుర్తించారు? నోటిఫికేషన్‌లో ఈ.డబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్ లేకపోయినా ఇంటర్వ్యూకు ఎలా పిలిచారు? ఈ ప్రశ్నలకు నియామక ప్రక్రియను నిర్వహించిన అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**28వ రోస్టర్ పాయింట్‌కు ఆమోదం ఎవరిచ్చారు?..**

నోటిఫికేషన్‌లో పేర్కొనని ఈ.డబ్ల్యూ.ఎస్ అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవడమే కాకుండా, 28–ఈ. డబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్‌ను ప్రస్తావిస్తూ ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు సమాచారం. దీనిపై విశ్వవిద్యాలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

నోటిఫికేషన్‌లో ప్రకటించిన రోస్టర్ పాయింట్లకు అనుగుణంగా ఎంపిక ప్రక్రియ సాగాల్సి ఉండగా, అదనంగా ఈ.డబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్‌ను ఏ ప్రాతిపదికన చేర్చారు? దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా? ఉంటే వాటిని ఎందుకు వెల్లడించడం లేదు? లేకుండా చేర్చినట్లయితే దానికి బాధ్యత వహించేది ఎవరు?

సెలెక్షన్ కమిటీని నియమించడం, ఇంటర్వ్యూలను నిర్వహించడం, వీడియో చిత్రీకరణ చేయడం వంటి ప్రక్రియలు పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, నోటిఫికేషన్‌లో లేని కేటగిరీ అభ్యర్థిని ఇంటర్వ్యూ చేయడానికి సెలెక్షన్ కమిటీకి ఏ నిబంధన ఆధారంగా అధికారం కల్పించారన్నది కీలక ప్రశ్నగా మారింది.

నోటిఫికేషన్‌లోని రోస్టర్ పాయింట్లకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక వివరాలను మినిట్స్‌లో నమోదు చేయాల్సి ఉండగా, 28–ఈ.డబ్ల్యూ.ఎస్ పాయింట్‌ను చేర్చిన విధానం, దానికి సంబంధించిన ఆమోదాలు, ఎంపిక కమిటీ నిర్ణయాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం ఇంటర్వ్యూ నిర్వహించారన్న కారణంతో నోటిఫికేషన్‌లో లేని పోస్టు లేదా కేటగిరీకి నియామకం చేపట్టవచ్చా? అన్నది అధికారులే స్పష్టం చేయాలి.

**ఒక్క దరఖాస్తు.. ఒక్క ఇంటర్వ్యూ.. అనేక సందేహాలు!**

ఈ.డెబ్ల్యూ.ఎస్ కేటగిరీకి నోటిఫికేషన్‌లో అవకాశం కల్పించకపోవడంతో ఆ కేటగిరీకి చెందిన ఇతర అర్హులైన అభ్యర్థులకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందా? ఒకవేళ ఈ.డెబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్‌ను ముందుగానే ప్రకటించి ఉంటే మరిన్ని దరఖాస్తులు వచ్చేవా? ఈ అంశాలపై సమగ్ర వివరణ అవసరం.

నోటిఫికేషన్‌లో లేని కేటగిరీ నుంచి ఒక్క దరఖాస్తు మాత్రమే రావడం, ఆ అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవడం, ఎంపిక ప్రక్రియలో భాగం చేయడం వంటి పరిణామాలు సహజంగానే సందేహాలను రేకెత్తిస్తున్నాయి. అయితే, ఈ వ్యవహారంలో ఎవరైనా అక్రమంగా లబ్ధి పొందారా? ఎవరైనా నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారా? అన్నది సంబంధిత రికార్డులు, అధికారిక వివరణల ఆధారంగా తేలాల్సి ఉంది.

**ఎస్టీ కేటగిరీలో రెండు ఖాళీలు.. ఎంపిక ఒక్కరేనా?..**

ఈ నియామక ప్రక్రియలో మరో కీలక అంశం ఎస్టీ కేటగిరీకి సంబంధించినది. నోటిఫికేషన్‌లో రెండు పోస్టులు ఉండగా ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ముగ్గురూ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అయినప్పటికీ ఒక్క అభ్యర్థినే ఎంపిక చేసి, మరో పోస్టును భర్తీ చేయకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండు ఖాళీలకు ముగ్గురు అభ్యర్థులు పోటీపడినప్పుడు, అర్హతలు, మెరిట్, రోస్టర్ నిబంధనల ఆధారంగా ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సి ఉంటుంది.

స్క్రూటినీ మార్కుల కేటాయింపులో ఏవైనా పొరపాట్లు లేదా దిద్దుబాట్లు చోటుచేసుకున్నట్లయితే, వాటిని నిబంధనల ప్రకారం సరిచేసి, అభ్యర్థుల మెరిట్‌ను నిష్పాక్షికంగా నిర్ధారించారా? అన్నది స్పష్టం కావాలి.

మరో పోస్టును భర్తీ చేయకపోవడానికి కారణమేంటి? అర్హులైన అభ్యర్థులు లేరా? ఎంపిక కమిటీ ఏదైనా నిర్దిష్ట కారణంతో పోస్టును ఖాళీగా ఉంచిందా?

లేక స్క్రూటినీ, మార్కుల కేటాయింపులో తలెత్తిన సమస్యలే దీనికి కారణమా? ఈ వివరాలు వెల్లడించకుండా ఉండటం అభ్యర్థుల్లోనూ, విశ్వవిద్యాలయ వర్గాల్లోనూ సందేహాలను పెంచుతోంది.

**వీడియో చిత్రీకరణ ఉన్నా.. పారదర్శకతపై ప్రశ్నలే!**

ఇంటర్వ్యూలను వీడియో చిత్రీకరించినట్లు తెలుస్తున్న నేపథ్యంలో, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. వీడియో చిత్రీకరణ ఉండటం ఒక్కటే పారదర్శకతకు నిదర్శనం కాదు. నోటిఫికేషన్, రోస్టర్ రిజిస్టర్, దరఖాస్తుల స్క్రూటినీ, మార్కుల కేటాయింపు, సెలెక్షన్ కమిటీ మినిట్స్, ఎంపికకు సంబంధించిన ఆమోదాలు అన్నీ పరస్పరం సరిపోలినప్పుడే ప్రక్రియపై స్పష్టత ఏర్పడుతుంది.

ముఖ్యంగా ఈ.డెబ్ల్యూ.ఎస్ అభ్యర్థి దరఖాస్తును స్వీకరించిన దశ నుంచి ఇంటర్వ్యూ, ఎంపిక వరకు తీసుకున్న నిర్ణయాలన్నింటినీ రికార్డుల ఆధారంగా వెల్లడించాలి. అలాగే ఎస్టీ కేటగిరీలో రెండో పోస్టును భర్తీ చేయకపోవడానికి గల కారణాలను కూడా అధికారికంగా తెలియజేయాలి.

**బాధ్యులెవరు? సమాధానం చెప్పాల్సింది ఎవరు?..**

కాకతీయ విశ్వవిద్యాలయం వంటి ఉన్నత విద్యాసంస్థలో నియామక ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా జరగాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. నోటిఫికేషన్‌లో ప్రకటించిన రోస్టర్‌కు భిన్నంగా ఎంపిక ప్రక్రియ సాగినట్లయితే, దానికి సంబంధించిన అధికారిక అనుమతులు, నిబంధనలు, నిర్ణయాలను ప్రజల ముందుంచాలి.

ఈ వ్యవహారంలో వైస్‌ఛాన్సలర్ ఆమోదంతో నోటిఫికేషన్ విడుదలైనందున, తదనంతర నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలపై విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రిజిస్ట్రార్ కార్యాలయం, సంబంధిత విభాగం, సెలెక్షన్ కమిటీ తమ పరిధిలో తీసుకున్న నిర్ణయాలను వివరించాలి.

నోటిఫికేషన్‌లో లేని ఈ.డెబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్‌కు ఆధారం ఏమిటి? ఆ అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవడానికి అనుమతి ఎవరిచ్చారు? ఎస్టీ కేటగిరీలో రెండో పోస్టును ఎందుకు భర్తీ చేయలేదు? స్క్రూటినీ మార్కుల కేటాయింపులో మార్పులు జరిగాయా? జరిగితే వాటికి సంబంధించిన రికార్డులు ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాలు వెలుగులోకి వస్తేనే పార్ట్‌టైం నియామకాలపై నెలకొన్న సందిగ్ధత తొలగుతుంది. లేకపోతే, కేయూ నియామక ప్రక్రియల పారదర్శకతపై సందేహాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

**నోటిఫికేషన్ ఒకటి.. రోస్టర్ మరొకటి.. ఎంపిక ప్రక్రియ ఇంకొకటా?..**

కేయూ భౌతిక శాస్త్ర విభాగం పార్ట్‌టైం నియామకాలపై తలెత్తిన ఈ ప్రశ్నలకు విశ్వవిద్యాలయ అధికారులు సమాధానం చెప్పాలి. రోస్టర్ నిబంధనలు, ఎంపిక ప్రక్రియ, ఖాళీల భర్తీపై పూర్తి వివరాలను వెల్లడించాలి.

నియామక రికార్డులను పరిశీలించి, నిబంధనలకు అను గుణంగా వ్యవహరించారా లేదా అన్నది స్పష్టం చేయాలి.

**పార్ట్‌టైం నియామకాలపై జోర్దార్ వరుస కథనాలు కొనసాగుతాయి!**

# ఓటు హక్కు పరిరక్షణ కోసం
# కలెక్టరేట్ ముట్టడి






**హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:** ఓటుకు చోరీ అంశాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఓటరుకు తన ఓటు హక్కుపై భరోసా కల్పించే విధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, హసన్ పర్తి పి ఎ సి ఎస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర





**కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:** కమలాపూర్‌లోని ఎం.జె.పి. బాలికల పాఠశాలలో నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్ వికసిత్ సంకల్ప్ అభియాన్ లో భాగంగా మత్తు పదార్థాలు, డ్రగ్స్ తదితర హానికరమైన పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం, విద్య, కుటుంబ సంబంధాలు,భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ తోటి విద్యార్థులు, సమాజంలో కూడా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యంగా ఉండండి, సురక్షితంగా ఉండండి అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రవీందర్,హెల్త్ అసిస్టెంట్లు బాబు,రాము, ప్రభాకర్, ఎం.జె.పి.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 55వ డివిజన్‌లో టెండర్లు పూర్తయిన
# అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి



**హసన్ పర్తి, (జోర్దార్ ప్రతినిధి)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లో 2025--26 ఆర్థిక సంవత్సరానికి కార్పొరేటర్ నిధుల ద్వారా టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు కోరుతు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.55వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీలు,ఇతర మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. అయినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.భీమారం, గోపాలపూర్,కోమటిపల్లి తదితర ప్రాంతాల్లో మంజూరైన పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని కోరారు.టెండర్లు పూర్తయిన పనులకు సంబంధించి సుమారు రూ.2 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని,వాటి ద్వారా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు.

డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అధికారులు చొరవ తీసుకుని టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన చేపట్టాలని రజిత కోరారు.

# గంజాయి సాగు చేస్తే
# ప్రభుత్వ పథకాలు నిలిపివేతకు సిఫార్సు



- ఆదిలాబాద్‌లో 250 మంది రైతులకు రైతు భరోసా నిలిపివేతకు చర్యలు

**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)** పంట పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇప్పటివరకు 250 మంది రైతులకు రైతు భరోసా అందకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లాలో పత్తి, సోయా తదితర పంటల మధ్య గంజాయిని అంతర పంటగా, మరి కొందరు ఇంటి పరిసరాల్లో సాగు చేస్తున్నట్లు తెలిపారు. జైనత్, నేరడిగొండ, బోథ్, గాదిగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అక్రమ సాగును అరికడుతున్నారని చెప్పారు. ఈ నెలలో ఇప్పటివరకు 10 కేసులు నమోదు చేసి, వందలాది గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా గంజాయి సాగు, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే **8712659973** వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# మున్సిపల్ అధికారుల
# తీరును మార్చుకోవాలి




- ఇళ్ల నిర్మాణాలపై ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే ఆందోళనలు చేపడతాం

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి మున్సిపల్ అధికారుల తీరు అడ్డంకిగా మారుతోందని బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఆరోపించారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు పట్టాలు ఇప్పించడంతో పట్టణంలో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణాలకు అనుమతుల విషయంలో అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయకుండా నిబంధనల మేరకు వ్యవహరించాలని కోరారు. పోస్ట్ఆఫీస్ బస్తీకి చెందిన భాగ్యలక్ష్మి ఇంటి నిర్మాణానికి రూ.5.79 లక్షల పెనాల్టీ విధించడం సరికాదని అన్నారు. అధికారుల తీరు మారకపోతే ప్రజల తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ప్రజలు భయపడవద్దని,వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ,కౌన్సిలర్లు తాండ్ర స్రవంతి రామకృష్ణ, సల్ల రజిత,ఈట కమల, కాంపెల్లి రాజం, రాజకుమార్, తిరుమల వాసు,ఈట రాకేష్,ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

● పేదలకు పూర్తిస్థాయిలో బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలి



**నర్సంపేట,(జోర్దార్ ప్రతినిధి)**నర్సంపేట డివిజన్ పరిధిలోని రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ కుమార్, మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆర్డీవో,సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పలువురు రేషన్ డీలర్లు బియ్యం తూకంలో తేడాలు చూపుతూ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో బియ్యం పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో అర్హులైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ప్రతి రేషన్ దుకాణంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్ల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు చోటుచేసుకున్నప్పుడు ప్రజలు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# మానసిక ప్రశాంతత గుండె ఆరోగ్యానికి మూలం

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి.. గుండె ఆరోగ్యం బాగుంటేనే మన జీవితం బాగుంటుంది.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29 న ప్రపంచ గుండె దినోత్సవం జరుపుకుంటాము.ఈరోజున గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్తల గురించి మరియు గుండె జబ్బుల గురించి పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించటం జరుగుతుంది.

మంచి ఆహారం ,ఆరోగ్య కరమైన అలవాట్ల ద్వారా గుండెను కాపాడుకోవచ్చు.

చక్కెర , అధిక ఉప్పు మరియు కొవ్వు పదార్థాలు తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు.

ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.




రక్తపోటు, కొలెస్ట్రాల్, చక్కెర స్థాయిలను పరీక్షించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ , వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరమైన పరీక్షలు నిర్వహించడం, నడక పరుగులకు సంబంధించిన ఆటలు ఆడించడం, సైన్స్ ఫోరంలు నిర్వహించడం మొదలైనవి చేపడుతున్నారు.

మానసికంగా ప్రశాంతంగా ఉండటం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

తృణధాన్యాలు , పండ్లు, కూరగాయలు తినడం , నూనె వాడకం తగ్గించడం , జంక్ ఫుడ్ నివారించడం వలన గుండెకు మేలు జరుగుతుంది.

యోగా, ధ్యానం చేయడం ప్రతి రోజూ ఉదయం సాయంత్రం నడకతో పాటు వ్యాయామం చేయడం

వలన గుండె ఆరోగ్యం పెంపొందించు కోవచ్చు. మొబైల్ ఫోన్ వంటివాటిని సాధ్యమైనంత మేరకు వాడకం తగ్గించడం మంచిది.

ప్రతి ఒక్కరూ గుండె జబ్బుల గురించి పూర్తిగా తెలుసుకొని అధిక ఆలోచనలు తగ్గించడం వల్ల చిరాకు కోపం తగ్గించుకొని ప్రశాంతంగా ఉండటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# పెన్షనర్లకు హెల్త్ కార్డుల అందజేత



**హైదరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట రెడ్డి ప్రాతినిధ్యం మేరకు నూతన ఆరోగ్య పథకానికి సంబంధించిన పెన్షనర్ల హెల్త్ కార్డుల అప్లోడ్, డౌన్‌లోడ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ శ్రీమతి పార్వతి ప్రత్యేక చొరవతో ఈహెచ్‌ఎస్ సిబ్బంది పర్యవేక్షణలో సుమారు 200 మంది పెన్షనర్లకు హెల్త్ కార్డులను అప్పటికప్పుడు డౌన్‌లోడ్ చేసి స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమం రెండు రోజులు కొనసాగుతుందని,ఈ కార్యక్రమం సంఘం కార్యాలయంలో కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి తెలిపారు.హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు చెందిన పెన్షనర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమంలో ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ప్రవీణ, టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ప్రహ్లాదరావు,ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులు ఏఎల్ఎన్ రావు,శ్యామ్ రావు,నల్గొండ హైదరాబాద్,రంగారెడ్డి, కరీంనగర్ అధ్యక్షులు జి.వెంకట్ రెడ్డి,ఇందర్ సింగ్, జగదీశ్వర్ ,మహమ్మద్ ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన



**కరీంనగర్,(జోర్దార్ ప్రతినిధి)**ఓటు చోరీ వ్యవహారాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు, టీపీసీసీ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం కలెక్టర్ చిత్ర మిశ్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు సత్యప్రసన్నరెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 10 దరఖాస్తులు

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 10 దరఖాస్తులు వచ్చాయి. ఎంపీడీవో నోడల్ అధికారి తూర్పాటి సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రెవెన్యూ శాఖకు 3, హౌసింగ్‌కు 3, పంచాయతీరాజ్‌కు 2, విద్యుత్‌కు 1, మున్సిపాలిటీకి 1 దరఖాస్తు అందాయి. వివిధ శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠశాల యూనిఫాంల పంపిణీ



**ముత్తారం,(జోర్దార్ ప్రతినిధి)**ముత్తారం మండలం మైదంబండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన పాఠశాల యూనిఫాంలను సర్పంచ్ బియ్యాని శివకుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐకేపీ సీసీ ఎల్లమ్మ, వీవో పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌పై ప్రభుత్వ ఫోకస్ ప్రక్షాళన దిశగా చర్యలు

**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఆదిలాబాద్ రిమ్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల ఎస్ఎన్‌సీయూలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందిన నేపథ్యంలో ఆసుపత్రిలో పరిస్థితులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టారు. ఘటనపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. నిలోఫర్, రెయిన్‌బో ఆసుపత్రుల వైద్యులు, చిన్నపిల్లల విభాగం ప్రొఫెసర్లు రిమ్స్‌ను సందర్శించి వివరాలు సేకరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పాయల్ శంకర్ వైద్యులతో సమీక్ష నిర్వహించి అవసరమైన పనులపై నివేదిక రూపొందించారు.



రిమ్స్‌లో అత్యవసర మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం రూ.11.10 కోట్లు విడుదల చేసింది. ఎస్ఎన్‌సీయూ పునరుద్ధరణకు రూ.1 కోటి, పెయింటింగ్‌కు రూ.1 కోటి, సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్‌కు రూ.1.60 కోట్లు, టాయిలెట్లు, బాత్‌రూమ్‌ల మరమ్మతులకు రూ.5 కోట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్ రిపేర్లకు రూ.1.15 కోట్లు, ఎలక్ట్రికల్ పనులకు రూ.1 కోటి కేటాయించినట్లు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ తెలిపారు.

# వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రశాంత్ రెడ్డి



**వరంగల్,(జోర్దార్ ప్రతినిధి)**వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారిగా ప్రశాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విద్యాశాఖ ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. ప్రభుత్వ విద్యా పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు విద్యార్థుల హాజరు,విద్యా ప్రమాణాలు,పాఠశాలల నిర్వహణపై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖాధికారిపై ఉంటుంది.ప్రశాంత్ రెడ్డి నియామకంతో జిల్లా విద్యాశాఖలో కొత్త బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.జిల్లాలో విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని వారు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ గృహాలు నిర్మించుకొనే వారికి ఒక్క ఛాన్స్





● సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ గృహాలు గతంలో నిర్మించుకొని వారికి ఒక ఛాన్స్ ఇచ్చారు. ఈ గ్రామాన్ని పైలట్ గ్రామంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గుర్తించారు. 328 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారు. ఈ క్రమంలో 97గృహాలు నిర్మాణము లో ఉన్నాయి. తాము కట్టలేమని మిగతా ఇందిరమ్మ లబ్ధిదారులు తేల్చి చెప్పడంతో వాటిని అధికారులు రద్దు చేశారు. ఈ క్రమంలో లిస్టులో ఉన్న వారు తిరిగి తాము కట్టుకుంటామని సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జూలై26వ తేదీన హైదరాబాదులో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు సర్పంచ్ విన్నవించారు. ఆయన కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలియచేయడం జరిగింది.దీనికి తోడు ఈనెల 18వ తేదీన రామగిరి మండల అభివృద్ధి సమావేశంలో ఇందిరమ్మ గృహాలను తిరిగి నిర్మించుకుంటారని,లబ్ధిదారులకు ఒక్క చాన్స్ ఇవ్వాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కొరడం జరిగింది. ఈ విషయంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతిమేరకు స్పందించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరోమారు ఒక్క అవకాశం కల్పించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మంజూరై ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని వారు తక్షణమే స్పందించి గ్రామపంచాయతీలో పేర్లు నమోదు చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

# విద్యార్థులు పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలి




● సర్పంచ్ ప్రతిమ, కెవికె కో ఆర్డినేటర్ రమేష్

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**విద్యార్థులు పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డా: కోట వెంకట రమేష్ అన్నారు. రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వచత హీ సేవ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పచ్చదనం,పరిశుభ్రతలో పాలుపంచుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల తో ఈ కార్యక్రమం కెవికె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో శ్రీనిధి (8వ) నిత్య కృతిక్ (7వ), పెయింటింగ్ లో కార్తికేయ (8వ), సాహస (8వ) విద్యార్థులకు వారు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బుర్రీ శ్యామ్, కెవికె శాస్త్రవేత్తలు డా: యాన వెంకన్న, డా: తాటికొండ వినోద్ కుమార్, డా:నవ్య రావు పాల్గొన్నారు.

# 70వ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం




**హనుమకొండ,(జోర్దార్ ప్రతినిధి)** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ సోమవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని 14 మండలాల నుంచి సుమారు 2,000 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాకారులకు భోజనం, మంచినీటి సౌకర్యాలను నిర్వాహకులు కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ, పీఈటీ సంఘాల ప్రతినిధులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే పదవులు ఇవ్వాలి

- వలస నేతలకు అందలం ఎక్కిస్తే క్షేత్రస్థాయిలో తిరుగుబాటు తప్పదు: కొలిపాక శంకర్



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి):**హుజురాబాద్‌లో కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలను విస్మరించి, అధికారం రాగానే పార్టీలోకి వచ్చిన వలస నేతలకు పదవులు కట్టబెడితే నిఖార్సైన కాంగ్రెస్ వాదుల ఆగ్రహాన్ని తట్టుకోలేరని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలిపాక శంకర్ హెచ్చరించారు. హుజురాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) చైర్మన్ పదవికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో తాను బరిలో ఉన్నట్లు తెలిపారు.

గత 40 ఏళ్లుగా పార్టీ కష్టకాలంలోనూ కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశానని శంకర్ పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు మహాత్మా గాంధీ సూపర్ బజార్ డైరెక్టర్‌గా రెండు పర్యాయాలు, సింగిల్ విండో డైరెక్టర్‌గా, ప్రస్తుతం హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్‌గా సేవలందిస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు అధికారం మారగానే కండువాలు మార్చుకుని పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇస్తే కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తనకు అవకాశం ఇవ్వకపోయినా అభ్యంతరం లేదని, అయితే సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తకే సింగిల్ విండో చైర్మన్ పదవి దక్కాలని కోరారు. పార్టీ అధిష్ఠానం, నియోజకవర్గ నాయకత్వం కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని శంకర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా స్థాయి పోటీలకు
## టీజీఎంఎస్ విద్యార్థుల ఎంపిక



**ముత్తారం,(జోర్దార్ ప్రతినిధి):**ముత్తారం మండలం ధర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి పూర్వ కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. అండర్–14 కబడ్డీ విభాగంలో ఎం. శ్రీశాంత్, కె. శాక్షిత్, అండర్–14 వాలీబాల్‌లో ఎం. రాజ్‌కుమార్, ఈ. గౌతమ్, అండర్–17 కబడ్డీలో బి. మణికంఠ, ఖోఖోలో సిద్ధు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే అండర్–14 వాలీబాల్ జట్టు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది.

విద్యార్థులను ఎంఈవో హరిప్రసాద్, టీజీఎంఎస్ ధర్యాపూర్ ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, మండల పీఈటీ సిబ్బంది అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# జోర్దార్ ఎఫెక్ట్.. చిగురిస్తున్న చిన్నారి ప్రాణం

- కథనం వెలువడిన 24 గంటల్లోనే రూ.52 వేల సాయం
- దాతలు ముందుకు రావాలని తల్లిదండ్రుల వేడుకోలు


చావు బతుకుల్లో చిన్నారి
దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**మృత్యువుతో పోరాడుతున్న మూడేళ్ల చిన్నారి దేవాన్ష్ వేదనపై జోర్దార్ దినపత్రికలో ప్రచురితమైన కథనం సహృదయులను కదిలించింది. హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన సుధాకర్--మౌనిక దంపతుల కుమారుడు దేవాన్ష్ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడు తున్నాడు. చిన్నారిని కాపాడేందుకు అత్యవసరంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని, ఇందుకు సుమారు రూ. 30 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.

ఆర్థిక స్థోమత లేక కుమారుడి చికిత్స కోసం ఆ తల్లిదండ్రులు పడుతున్న వేదనపై జోర్దార్ ఆదివారం సంచికలో 'మృత్యువుతో పోరాడుతున్న మూడేళ్ల పసికందు' శీర్షికన కథనం ప్రచురించింది. కథనం వెలువడిన వెంటనే మా నవతావాదులు స్పందించి ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా తమకు తోచిన ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. కేవలం 24 గంటల్లోనే రూ. 52 వేల సాయం చిన్నారి తల్లిదండ్రుల ఖాతాలో జమైంది. పలువురు దాతలు ఇంకా సాయం అందిస్తూనే ఉన్నారు.

తమ గోడును సమాజం దృష్టికి తీసుకెళ్లి దాతల నుంచి సహాయం అందేలా చేసిన జోర్దార్ యాజమాన్యానికి, ఆపదలో అండగా నిలుస్తున్న దాతలకు దేవాన్ష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. అయితే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవసరమైన రూ. 30 లక్షలతో పోలిస్తే ఇప్పటివరకు అందిన సాయం ప్రారంభ దశలోనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తమ కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు మరింత మంది దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని వేడుకున్నారు.

# స్తంభాన్ని ఢీకొన్న బైక్
## యువకుడి మృతి!

- సెంటనారి కాలనీ పోస్టాఫీస్ వద్ద ఘటన
- తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి
- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు





**రామగిరి, జోర్దార్ ప్రతినిధి :**రామగిరి మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం.. రాజాపూర్ గ్రామానికి చెందిన బిజిగిరి సంజీవ్ కుమార్ (22) బార్బర్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో బైక్‌పై సెంటనారి కాలనీ వైపు వెళ్తున్నాడు. పోస్టాఫీస్ సమీపానికి చేరుకున్న సమయంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. రక్తస్రావంతో రోడ్డుపై..

ప్రమాదం ధాటికి సంజీవ్‌కుమార్ తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న రామగిరి ఎస్సై తాండవైన శ్రీనివాస్ వారి బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని సింగరేణి డిస్పెన్సరీకి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆస్పత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలో సంజీవ్‌కుమార్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబంలో విషాదం

యువకుడి మృతితో రాజాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి తండ్రి యాదయ్య పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కేసు నమోదు.. దర్యాప్తు**

మృతుడి తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బైక్ వేగం, రహదారి పరిస్థితులు తదితర అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిసింది.

# ఓటర్ల జాబితా నిర్వహణలో
## సాంకేతిక వ్యవస్థపై ప్రశ్నలు

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఓటర్ల జాబితా తయారీ, సవరణలో కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ వ్యవస్థ పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటర్ల పేర్లను చేర్చడం, తొలగించడం, సవరించడం వంటి నిర్ణయాలు చట్టప్రకారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఈఆర్ఓ) పరిధిలో ఉన్నప్పటికీ, వాటి అమలు సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడటంపై చర్చ జరుగుతోంది. ప్రముఖ జర్నలిస్టు రితిక చోప్రా పరిశోధనాత్మక కథనం ప్రకారం, ఎన్నికల సంఘం ఐటీ విభాగం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీమా ఖన్నా పేరు ఈ వ్యవహారంలో ప్రస్తావనకు వచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఐటీ డేటాబేస్ వ్యవస్థ ఆమె పర్యవేక్షణలో ఉన్నట్లు కథనం పేర్కొంది. గోవాలో 97 మంది ఓటర్లను స్థానిక అధికారులు అర్హులుగా గుర్తించినప్పటికీ, గతంలో తొలగించిన పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైన 'రోల్‌బ్యాక్' సదుపాయం సాఫ్ట్‌వేర్‌లో లేకపోవడంతో వారి పేర్లు తుది జాబితాలో చేరలేదని కథనం వెల్లడించింది. అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లో ఒకే అధికారి లాగిన్ ద్వారా సుమారు 16 లక్షల దరఖాస్తులు లేదా అప్పీళ్లు నమోదైనట్లు పేర్కొంది. అయితే ఇది ఒక్కటే అక్రమానికి ఆధారం కాదని, దీనిపై సాంకేతిక పరిశీలన, లాగిన్ వివరాలు, ఆడిట్ రికార్డులు, అధికారిక వివరణ అవసరమని పేర్కొంది. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనందున, ప్రతి చేర్పు, తొలగింపు, సవరణకు స్పష్టమైన డిజిటల్ రికార్డు, ఆడిట్ వ్యవస్థ ఉండాలని పరిశీలకులు సూచిస్తున్నారు.

చట్టబద్ధ అధికారుల నిర్ణయాలకు సాంకేతిక వ్యవస్థలు అడ్డంకిగా మారకుండా ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

# రామగిరిలో కరెంటు కష్టాలు
## ప్రతి గంటకోసారి పవర్ కట్?

- 24 గంటల విద్యుత్ సరఫరా మాటల్లోనేనా?
- పదేపదే అంతరాయాలతో ప్రజల అవస్థలు

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:**రామగిరి మండలంలో విద్యుత్ సరఫరా తీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 24 గంటల విద్యుత్ సరఫరా ఉంటుందని చెబుతున్నప్పటికీ, గత కొన్ని రోజులుగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పలుమార్లు కరెంటు పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. విద్యుత్ అంతరాయాలపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఒక ప్రాంతంలో విద్యుత్ సమస్య ఏర్పడితే మరో ప్రాంతంలో పనులు జరుగుతున్నాయని సిబ్బంది సమాధానం ఇస్తున్నారని, ఫోన్ చేసిన సమయంలో సరైన స్పందన కూడా ఉండటం లేదని కొందరు పేర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన వెంటనే సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యను గుర్తించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తరచూ అంతరాయాలతో విద్యుత్ ఆధారిత పనులు, వ్యాపారాలు, గృహ అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**అధికారుల వివరణ**

ప్రజల ఆరోపణలపై మండల విద్యుత్ అధికారిని వివరణ కోరగా.. స్థానికంగా ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. తమవైపు నుంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, సమస్యలను సకాలంలో పరిష్కరించేలా సిబ్బందికి సూచనలు చేస్తామని పేర్కొన్నారు.

# కాంతమ్మ మృతి పట్ల ప్రణవ్ బాబు సంతాపం
## కుటుంబ సభ్యులకు పరామర్శ



- మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ప్రణవ్ బాబు

**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జున్నుతుల మల్లారెడ్డి తల్లి జున్నుతుల కాంతమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు సోమవారం కాంతమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా కాంతమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు మిర్యాల సమ్మిరెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాస్, డైరెక్టర్ ఎండీ రషీద్, సంపత్ రెడ్డి, మాజీ సర్పంచులు పంజాల సతీష్, మధుకర్, ఎల్కపల్లి లక్ష్మణ్, నాయకులు అలె మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి తహసీల్దార్ బదిలీ చేయాలని
## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



- ఆర్టిఐ జిల్లా చర్లపల్లి,కన్వీనర్ వెంకటేశ్వర్లు గౌడ్

**(భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి)**మొగుళ్ళపల్లి మండల తహసిల్దార్ ను వెంటనే బదిలీ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్కు సోమవారం ప్రజావాణిలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్, చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ కు సంబంధించిన దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయి. రైతులు తమ భూములకు సంబంధించిన సవరణలు, ఆన్లైన్ నమోదు కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడని జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు,

కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అత్యవసరంగా అవసరమైన వేళ, సకాలంలో సర్టిఫికెట్లు జారీ కావడం లేదు. విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

భూముల రిజిస్ట్రేషన్ అనంతరం జరగాల్సిన మ్యుటేషన్ (పట్టాదారు పేరు మార్పు), సక్సెషన్ (వారసత్వ బదలాయింపు) ప్రక్రియలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయి. దీంతో కొనుగోలుదారులు, వారసులు తమ భూములపై హక్కులు పొందలేక న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు.

పరిపాలనలో జవాబుదారీతనం లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమర్థులైన అధికారిని నియమించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆర్టిఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు,

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

హుజురాబాద్ పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు రూ. 4.35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బాండ శ్రీనివాస్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, నరేష్, నర్సారెడ్డి లావణ్య, మాజీ కౌన్సిలర్లు కోలిపాక శ్రీనివాస్, ఇమ్రాన్, రమేష్, శాంతన్ రెడ్డి, పూర్ణచందర్, శ్రీనివాస్, ముత్యం రాజు, తిరుమల్ రెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# పాత కలెక్టరేట్‌ను క్యాన్సర్ కేంద్రంగా మార్చాలి

- సీఎం పర్యటన వేళ జనసేన కీలక డిమాండ్
- ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చినా స్పందన లేదని ఆరోపణ
- స్పందించకపోతే శాంతియుత ఉద్యమం: డా. బండారి రాజ్‌కుమార్

**కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్ పర్యటన సందర్భంగా జిల్లాకు సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రాన్ని ప్రకటించాలని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డా. బండారి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. కొత్త సమీకృత కలెక్టరేట్ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో పాత కలెక్టరేట్ భవనాన్ని క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా మార్చాలని కోరారు.

కరీంనగర్‌లో సమగ్ర క్యాన్సర్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన స్పందన, కార్యాచరణ కనిపించలేదని ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఉత్తర తెలంగాణ ప్రజలకు క్యాన్సర్ నిర్ధారణ, కీమోథెరపీ, రేడియోథెరపీ, శస్త్రచికిత్స, ఉపశమన వైద్యం వంటి సేవలు ఒకేచోట అందేలా ప్రభుత్వ ఆధ్వర్యంలో సమగ్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తున్న రోగులు, వారి కుటుంబాలపై ఆర్థిక, ప్రయాణ భారం తగ్గుతుందని తెలిపారు.

పాత కలెక్టరేట్ భవనం సాంకేతికంగా అనుకూలంగా ఉంటే అదే ప్రదేశంలో క్యాన్సర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

"కొత్త కలెక్టరేట్ అధికారుల కోసం అయితే.. పాత కలెక్టరేట్ ప్రజల ప్రాణాల కోసం ఉపయోగపడాలి. క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్ దాకా ఎందుకు వెళ్లాలి?" అని డా. రాజ్‌కుమార్ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి కరీంనగర్ పర్యటనలోనే క్యాన్సర్ కేంద్రం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

ప్రభుత్వం స్పందించకపోతే వైద్యులు, క్యాన్సర్ బాధిత కుటుంబాలు, ప్రజలను కలుపుకొని జనసేన ఆధ్వర్యంలో శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమం చేపడతామని డా. బండారి రాజ్‌కుమార్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి జర దేకో..?

- ఐఎన్‌టీయూసీ మీటింగ్ అడ్డుకున్నా.. అన్ఫిట్ విధానంలో మార్పేదీ?
- కారుణ్య నియామకాలపై కార్మికుల ఆగ్రహం!
- హామీలు కాదు.. న్యాయం కావాలి
- అన్ఫిట్ వ్యవస్థపై యూనియన్లు ఎందుకు మౌనం?
- సమస్య పరిష్కారానికి ధర్నా, సమ్మెకు పిలుపు నివ్వాలని డిమాండ్




**సింగరేణి, జోర్దార్ ప్రతినిధి:**కారుణ్య నియామకాల విషయంలో సింగరేణి కార్మికులకు అన్యాయం జరుగుతోందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల సమస్యలపై హామీలు ఇచ్చే నాయకులు.. ప్రస్తుతం కారుణ్య నియామకాలు, అన్ఫిట్ వ్యవస్థపై జరుగుతున్న పరిణామాలపై ఎందుకు గట్టిగా మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నారు. కోల్బెల్ట్ ప్రాంతంలో గెలిచిన ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పలుమార్లు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కనిపించడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. తమ కుటుంబాల జీవనాధారానికి సంబంధించిన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

**అన్ఫిట్‌పై ఎందుకు మౌనం?**

కారుణ్య నియామకాలతో పాటు అన్ఫిట్ ప్రక్రియలోనూ అన్యాయం జరుగుతోందని కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు. అయితే యూనియన్ నాయకులు మాత్రం సంఘం ఎన్నికలు నిర్వహించాలనే అంశంపైనే ప్రధానంగా దృష్టి పెడుతున్నారని, కార్మికుల అసలు సమస్యలపై పోరాటానికి ముందుకు రావడం లేదని ఆరోపించారు."ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం కాదు..

ప్రస్తుతం జరుగుతున్న అన్యాయంపై ఎవరు పోరాడతారో వారినే కార్మికులు ఆదరిస్తారు" అని పలువురు కార్మికులు స్పష్టం చేశారు.

**పోరాటానికి పిలుపునివ్వాలి**

కారుణ్య నియామకాల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునేలా యూనియన్ నాయకులు ముందుండి ధర్నాలు, అవసరమైతే సమ్మెకు పిలుపునివ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తమ కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశాన్ని ఎన్నికల హామీలకే పరిమితం చేయకుండా కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు.మంచిర్యాలలో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్‌కు సంబంధించిన పరిణామాలను ప్రస్తావిస్తూ.. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

**నాయకుల తీరుపై అసంతృప్తి**

కార్మిక సంఘాల నాయకులు గతంలో మెడికల్ బోర్డుల ఏర్పాటు విషయంలో తామే చొరవ తీసుకున్నామని చెప్పుకున్నప్పటికీ, ప్రస్తుతం కారుణ్య నియామకాలపై జరుగుతున్న పరిణామాలను ఎందుకు ప్రశ్నించడం లేదని కార్మికులు నిలదీస్తున్నారు. సమస్యలు పరిష్కరించకుండా కేవలం సంఘం ఎన్నికల గురించి మాట్లాడటం వల్ల కార్మికులకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.కారుణ్య నియామకాలు అందితే అనేక కుటుంబాలకు జీవనాధారం లభిస్తుందని, ఆలస్యం వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కార్మికులు చెబుతున్నారు.

**"ముందుండి పోరాడేవారికే మా మద్దతు"**

కార్మికుల సమస్యలపై ఎన్నికల సమయంలో మాత్రమే స్పందించే నాయకత్వాన్ని ఇక నమ్మే పరిస్థితి లేదని పలువురు కార్మికులు పేర్కొన్నారు. కారుణ్య నియామకాలపై ఎవరు ముందుగా గట్టిగా పోరాడి న్యాయం కోసం నిలబడతారో వారికి మాత్రమే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అన్ని కార్మిక సంఘాలు అత్యవసర అంశంగా తీసుకుని పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# దక్షిణాది బాపూజి నీకు దండాలు

భరతమాతను బంధ విముక్తి చేయాలని
చిన్నతనమునుండె చింతపడిన బాపూజి
" చాందా "కు వచ్చిన గాంధీజీని కలువ వద్దన్న
నిజాం ఉత్తర్వుల ధిక్కరించి
పదహారవ ఏటనే ఇరువది మైళ్ళు నడిచి దర్శించుకున్న ధైర్యశాలి
జాతీయ ఉద్యమాలకు జవసత్వాలూది కీలక నేతగా ఎదిగినాడు !
జైలు శిక్షలకు వెరువక "క్విట్ ఇండియా.."
అని నినదించినాడు
కారాగారం మారుమ్రోగంగ " వందేమాతరం "
గీతాన్ని ఆలపించినాడు
స్వాతంత్ర్య సముపార్జనకు సత్యాగ్రహాలెన్నొ చేసిన
శాంతికాముకుడు, సమరయోధుడు కొండా లక్ష్మణ్ కు వందనాలు !

నిజాం నిరంకుశ పాలన నుండి ప్రజానికానికి విముక్తి కలిగించ
బలవంతపు మతమార్పిడులు, అత్యాచారాలు అరికట్ట
దాష్టికాలు, దౌర్జన్యాలతో హిందువులను పెడుతున్న హింస ఆప
ఆరాటముతో బాధితులకు అండగా నిలిచిన
ప్రజ్ఞాశాలికి నీరాజనాలు!

పేదవారి ఇనాం భూములను పెత్తందార్లు దోచుకొనుచుండ
ఎదురించి, న్యాయవాదిగ వాదించి సమకూర్చినాడు
పౌర హక్కుల పరిరక్షణకు " పహాడి " పేరుతో
కరపత్రాలు ప్రచురించినాడు
నైజాం పాలకుల ఆరాచకాలు ఎండగట్ట
మైసూర్ లో రేడియో కేంద్రాన్ని నెలకొల్పినాడు

రజాకార్ల ఆకృత్యాలు ఎదురించ యువకులకు
యుద్ధ విద్యలు నేర్పినాడు
హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం ఇస్లాం
రాజ్యంగా ప్రకటించె ఇచ్చను రచ్చజేసి
భారతావనిలో విలీనానికి బాసటగా నిలిచిన ధీశాలి
పోరాటాలే ఊపిరిగా కొనసాగిన బాపూజీకి జోహార్లు !

అణగారిన వర్గాలకు, అందరి చేతి వృత్తులకు
అండగా నిలుస్తునే
నేతన్నలకు చేతినిండా పని కల్పించడానికి,
చేనేత రంగానికి చేయూతనివ్వ
ఊరూర చేనేత సహకార సంఘాలు స్థాపించ ప్రోత్సహించి
విక్రయాల కొరకు "హైకో ఫాబ్రిక్స్" సంస్థను
ఏర్పాటు చేసిన అభ్యుదయవాది

భాషా ప్రాదిపదికన ఏకమై ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు
ఆంధ్రులు దోస్తుంటె కలత చెంది
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే పరిష్కారమని తలచి, పోరాడుతు
తొంబది ఆరవ ఏట కను మూసి.. కీర్తితో
వెలుగుతున్న దక్షిణాది బాపూజీ
నీ నూట పదకొండవ జయంతిన నీకు దండాలు !



వద్దేపల్లి నర్సింగరావు నేత,
9959945645.

# దినమంతా మీ-సేవా.. సీఎస్సీ ఏఈవో ల చుట్టూ రైతు పడిగాపులు

- సోమవారం మొరాయించిన ఫార్మర్ రిజిస్ట్రీ సర్వర్
- రైతుకే మిస్టరీగా మారిన ఫార్మర్ రిజిస్ట్రీ..!
- స్వీయ నమోదుకు అవకాశం కల్పించని వ్యవసాయ శాఖ
- ముంచుకొస్తున్న గడువు.. రైతుల్లో ఆందోళన




**(జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్ ప్రతినిధి)**రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ రైతులకే కొత్త తలనొప్పిగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు రైతులు మీ-సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు), ఏఈవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల కోసం రూపొందించిన రిజిస్ట్రీ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన సమయంలో.. రైతు తన మొబైల్ నుంచే స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఎందుకు కల్పించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే గడువు సమీపిస్తుండటంతో రైతుల్లో మరింత ఆందోళన నెలకొంటోంది.

**సోమవారం మొరాయించిన సర్వర్**

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కోసం కేంద్రాలు, కార్యాలయాలకు వెళ్లిన రైతులకు సర్వర్ సమస్యలు సైతం ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలుస్తోంది. సోమవారం సర్వర్ మొరాయించడంతో పలుచోట్ల నమోదు ప్రక్రియ నిలిచిపోయిందని రైతులు చెబుతున్నారు. దీంతో గంటల తరబడి వేచి చూసినా పని పూర్తికాక నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు.

**కేంద్ర నిధులపైనే దృష్టా?**

రైతుల సమస్యలను పరిష్కరించి నమోదు ప్రక్రియను సులభతరం చేయాల్సిన అధికార యంత్రాంగం.. కేంద్రం నుంచి వచ్చే నిధులు, ప్రోత్సాహకాలపైనే దృష్టి సారిస్తోందనే విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

**పథకాలన్నింటికీ కీలకమే!**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదయ్యే వివరాలు భవిష్యత్తులో పలు వ్యవసాయ సేవలు, సంక్షేమ పథకాలతో అనుసంధానం కానున్న నేపథ్యంలో.. అర్హత కలిగిన ప్రతి రైతు తన వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

పంట కొనుగోళ్లు, ఎరువుల సరఫరా, పంట రుణాలు, పీఎం-కిసాన్ తదితర సేవలు, పథకాల అమలులో రైతుల వివరాలు కీలకంగా మారనున్న నేపథ్యంలో.. ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు చెబుతున్నారు.

**రైతుల ఇక్కట్లపై ప్రశ్నిస్తే.. స్పందనేదీ?**

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ కోరేందుకు ప్రయత్నించిన సమయంలో సంబంధిత అధికారుల నుంచి స్పందన రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రైతుల ఇబ్బందులపై అధికారిక వివరణ వస్తే మరిన్ని అంశాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ఇంటి నుంచే సేవలు అందించాలంటున్న రైతులు**

రైతు కోసం తీసుకొచ్చిన వ్యవస్థలో రైతే ఇబ్బందులు పడుతున్న పరిస్థితి మారాలని రైతులు కోరుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పే విధానానికి బదులుగా.. రైతు ఇంటి నుంచే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకునేలా ప్రక్రియను సులభతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, స్వీయ నమోదుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి




- అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**ప్రజావాణికి వచ్చే దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 220 దరఖాస్తులు అందగా, రెవెన్యూ శాఖకు 56, జీడబ్ల్యూఎంసీకి 74, హౌసింగ్ శాఖకు 16, డీఆర్డీవోకు 15, ఇతర శాఖలకు సంబంధించి 59 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డీఆర్డీవో శాఖలకు అధికంగా వినతులు అందినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో వసంత, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇరవై ఏళ్లుగా బడి మొఖం చూడని ఉపాధ్యాయుడు!

- 'జోర్దార్' కథనానికి విశేష స్పందన
- ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల అభినందనలు
- విద్యేతర విధుల్లో కొనసాగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.




**(వరంగల్: జోర్దార్ ప్రతినిధి)** "ఇరవై ఏళ్లుగా బడి మొఖం చూడని ఉపాధ్యాయుడు" అనే శీర్షికతో 'జోర్దార్'లో ప్రచురితమైన వార్తా కథనానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ కథనంపై పలువురు ఉపాధ్యాయ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు 'జోర్దార్' కార్యాలయానికి ఫోన్ చేసి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

గతంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు/ఏఎస్ ఓ సంబంధించిన అంశంపై 'జోర్దార్'లో ప్రచురితమైన కథనానికి స్పందనగా, సంబంధిత వ్యక్తిని తిరిగి పాఠశాలకు పంపిన విషయాన్ని పలువురు గుర్తుచేశారు. విద్యా హక్కు చట్టం నేపథ్యంలో ఉపాధ్యాయులు విద్యేతర విధుల్లో దీర్ఘకాలం కొనసాగడంపై గతంలోనూ 'జోర్దార్' పలు కథనాలను ప్రచురించిన విషయాన్ని వారు ప్రస్తావించారు.

పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులు దీర్ఘకాలం పాటు ఇతర కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారనే అంశంపై సమగ్ర పరిశీలన జరగాలని పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. విధులు నిర్వహించని కాలానికి చెల్లించిన వేతనాలు, భవిష్యత్ పెన్షన్ ప్రయోజనాలపై నిబంధనల ప్రకారం పరిశీలన జరపాలని కొందరు సూచించినట్లు సమాచారం.

అవసరమైతే మానవ హక్కుల కమిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న ఇతర చట్టపరమైన మార్గాలను ఆశ్రయిస్తామని కొందరు ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు 'జోర్దార్'కు ఫోన్ ద్వారా తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

ఇదే తరహాలో కరీంనగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులు దీర్ఘకాలం కొనసాగుతున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి, అర్హత ఉన్నవారిని పాఠశాలలకు పంపించాలని పలువురు కోరుతున్నారు.

అలాగే వారు కార్యాలయాల్లో పనిచేసిన కాలానికి సంబంధించిన వేతనాలు, ఇతర ప్రయోజనాలపై నిబంధనల ప్రకారం సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల చర్యలపై చర్చ**

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరిస్థితులను సమీక్షించి, అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

గతంలోనూ జిల్లా విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై 'జోర్దార్' వరుస కథనాలను ప్రచురించి, అధికారుల దృష్టికి తీసుకువచ్చిందని వారు గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కార్యాలయంలో పాఠశాల విధులతో పాటు ఇతర బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 'ఉల్లాస కోఆర్డినేటర్' అంశంపై కూడా ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

సంబంధిత వ్యక్తిని పాఠశాలకు పంపే అంశంతో పాటు, ఇప్పటివరకు ఆయన నిర్వహించిన విధులు, పొందిన వేతనాలు, భవిష్యత్ ప్రయోజనాలపై వర్తించే నిబంధనల మేరకు సమగ్రంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక నియామకాలు, విద్యేతర విధుల్లో కొనసాగింపు, వేతనాలు మరియు ఇతర సేవా ప్రయోజనాలపై ఉన్నతాధికారులు సమగ్ర సమీక్ష చేపడతారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# గోదావరి నదీతీరంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం

- గణేశ్ నిమజ్జన వ్యర్థాల తొలగింపు.. గ్రామస్థులకు చెత్తబుట్టల పంపిణీ

**(రామగుండం జోర్దార్ ప్రతినిధి)**గణేశ్ నిమజ్జనాల అనంతరం గోదావరి నదీతీరం, నదీగర్భంలో పేరుకుపోయిన గణేశ్ విగ్రహాలు, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను తొలగించేందుకు ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఆంథర్‌గాం గ్రామంలోని గోదావరి నదీతీరంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.నదీతీరాన్ని పరిశుభ్రంగా మార్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీపీసీ ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు, అసోసియేషన్ల ప్రతినిధులు, ఆంథర్‌గాం, గోలివాడ గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని నదీతీరం, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు.పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు గ్రామస్థులకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయ కుండా చెత్తబుట్టల్లోనే వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ (ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంత, జనరల్ మేనేజర్లు, మానవ వనరుల విభాగం అధికారులు, ఈటీలు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, సమాజ సంక్షేమం పట్ల ఎన్టీపీసీతో పాటు స్థానిక ప్రజల సమిష్టి బాధ్యతను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

మంగళవారం,
సెప్టెంబర్ 29 2026



## తిరువనంతపురంలో కోహ్లీ విశ్వరూపం.. ఖాతాలో ఎన్ని రికార్డులు చేరాయో తెలుసా




సెప్టెంబర్ 27న భారత్-వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మరోసారి తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. ఆరంభాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మలిచిన కోహ్లీ కీలక మైలురాయిని అందుకున్నాడు. వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఅతీఫ్ ఖశీప్త్రశ్రీఱ) తన 55వ వన్డే శతకాన్ని అద్భుత రీతిలో పూర్తి చేశాడు. గుడాకేశ్ మోటీ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా సిక్సర్ బాదుతూ కేవలం 74 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో దూకుడు స్పష్టంగా కనిపించింది. 8 ఫోర్లు, 7 సిక్సర్లతో పరుగుల వేగం 143.21గా నమోదైంది. అంతకుముందే సిక్సర్‌తో అర్ధశతకాన్ని పూర్తి చేసిన కోహ్లీ.. శతకాన్ని కూడా అదే తరహా దూకుడుతో సాధించాడు. ఈ క్రమంలో తన అద్భుతమైన వన్డే కెరీర్‌లో మరో ప్రత్యేక అధ్యాయాన్ని జోడించాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో కోహ్లీ సాధించిన రికార్డులు ఇవే. తాజా వన్డే సెంచరీతో విరాట్ కోహ్లీ లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక శతకాలు సాధించిన బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ సరసన నిలిచాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో చేసిన సెంచరీ కోహ్లీ లిస్ట్-ఏ కెరీర్‌లో 60వ శతకంగా నమోదైంది. సచిన్ టెండూల్కర్ కూడా లిస్ట్-ఏ క్రికెట్‌లో 60 సెంచరీలు సాధించాడు. 44 -- గ్రాహమ్ గూచ్40 -- గ్రేమ్ హిక్39 -- కుమార సంగక్కరఈ జాబితాలో దేశవాళీ, అంతర్జాతీయ 50 ఓవర్ల క్రికెట్ గణాంకాలు ఉంటాయి. అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన తాజా సెంచరీతో కోహ్లీ తన స్థిరమైన బ్యాటింగ్ ప్రదర్శనకు మరో మైలురాయిని జోడించాడు. 2) ఒకే జట్టుపై అత్యధిక వన్డే శతకాల విషయంలో.. తిరువనంతపురంలో చేసిన సంఖ్య 10కి చేరింది. దీంతో శ్రీలంకపై ఉన్న అతడి 10 సెంచరీల రికార్డును సమం చేశాడు. వన్డేల్లో ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు: 10 -- విరాట్ కోహ్లీ జం శ్రీలంక



## ఏషియన్ గేమ్స్‌లో నేడు భారత్ షెడ్యూల్ ఇదే.

ఏషియన్ గేమ్స్ 2026 లో భారత్‌కు సెప్టెంబర్ 28 మరో కీలక రోజు. ఎనిమిదో రోజు ముగిసే సమయానికి భారత ఖాతాలో 37 పతకాలు ఉన్నాయి. తొమ్మిదో రోజు ఈ సంఖ్యను పెంచే అవకాశాలు పలు క్రీడల్లో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత క్రికెట్ జట్టు (ఎముఎ ×అఽఱఖు) పురుషుల విభాగంలో తన పోరాటాన్ని ప్రారంభించనుంది. శ్రేయస్ అయ్యర్ క్వార్టర్‌ఫైనల్ ఆడుతుంది. ఈ మ్యాచ్ ఉదయం 10 గంటలకు షెడ్యూల్ అయింది. మరోవైపు షూటింగ్‌లో మను భాకర్, ఈషా సింగ్, రాహి సర్నోబత్ పోటీ పడనున్నారు. బాక్సింగ్‌లో ప్రియా, కపిల్ పోఖరియా, లోవ్లినా బోర్గోహైన్ తమ తమ క్వార్టర్‌ఫైనల్ బౌట్లలో బరిలోకి దిగనున్నారు. అథ్లెటిక్స్‌లోనూ పలు మెడల్ ఈవెంట్లు ఉండటంతో భారత్ దృష్టి ఈ క్రీడలపై ఉంది. క్రికెట్‌లో అఫ్గానిస్థాన్‌తో జరిగే క్వార్టర్‌ఫైనల్ భారత్‌కు రోజులో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత జట్టు టోర్నీలో తొలి మ్యాచ్ ఆడనుంది. క్వార్టర్‌ఫైనల్ విజయం తదుపరి దశకు వెళ్లేందుకు కీలకం కానుంది. టింగ్‌లో ఉదయం 6:10 గంటలకు మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మను భాకర్, ఈషా సింగ్, రాహి సర్నోబత్ క్వాలిఫికేషన్ పోటీలో పాల్గొంటారు. అర్హత సాధిస్తే ఉదయం 10:45 గంటలకు వ్యక్తిగత ఫైనల్‌లోనూ పోటీ చేసే అవకాశం ఉంది. ట్రాప్ విభాగాల్లోనూ భారత షూటర్లు బరిలో ఉంటారు. బాక్సింగ్‌లో మధ్యాహ్నం 2:15 గంటలకు ప్రియా 60 కేజీల క్వార్టర్‌ఫైనల్‌లో తజికిస్థాన్‌కు చెందిన మిజ్గోనా సమడోవాతో తలపడనుంది. 3:45 గంటలకు కపిల్ పోఖరియా 90 కేజీల విభాగంలో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గిచేతో పోటీ పడతాడు. సాయంత్రం 4 గంటలకు లోవ్లినా బోర్గోహైన్ 75 కేజీల క్వార్టర్‌ఫైనల్‌లో దక్షిణ కొరియా బాక్సర్ సియోంగ్ సుయెయోన్‌ను ఎదుర్కొంటుంది. అథ్లెటిక్స్‌లో పలు మెడల్ ఈవెంట్లు ఉన్నాయి. అవినాష్ సేబుల్ పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్‌లో పాల్గొంటాడు. శ్రీశంకర్ మురళి లాంగ్ జంప్ ఫైనల్‌లో బరిలోకి దిగనున్నాడు. పురుషుల

## సెంచరీలతో చెలరేగిన కోహ్లీ, గిల్.. తొలి వన్డేలో భారత్ ఘన విజయం..



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత క్రికెట్ జట్టు (ఎముఎ ×అఽఱఖు) అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు (ఔవర్ ×అఽఱఅవం) నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. దీంతో భారత్ ముందు 296 పరుగుల విజయ లక్ష్యం నిలిచింది. ఛేదనలో టీమిండియా ఆరంభం నుంచి లక్ష్యంపై దృష్టి పెట్టింది. వికెట్లు కాపాడుకుంటూ పరుగుల వేగాన్ని కొనసాగించిన భారత బ్యాటర్లు స్కోరును వేగంగా పెంచారు. చివరకు 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించారు. ఫలితంగా భారత్ 8 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వెస్టిండీస్ నిర్దేశించిన 295 పరుగుల స్కోరును భారత్ మరో 8.2 ఓవర్లు మిగిలి ఉండగానే అధిగమించడం ఈ మ్యాచ్‌లో కీలక అంశంగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్ల కోటాను పూర్తిగా వినియోగించుకుంది. స్కోర్‌బోర్డుపై 295/7 నమోదు చేసింది. భారత బౌలర్లు ఏడు వికెట్లు పడగొట్టినా, ప్రత్యర్థి జట్టు 296 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. భారత్ ఇన్నింగ్స్‌లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపించింది. 296 పరుగుల లక్ష్యాన్ని చేరేందుకు 42 ఓవర్లకు కూడా వెళ్లాల్సిన అవసరం రాలేదు. 41.4 ఓవర్ల వద్దే టీమిండియా 300 పరుగుల మార్కును అందుకుంది. రెండు వికెట్లు మాత్రమే కోల్పోవడం ద్వారా ఛేదనలో భారత బ్యాటింగ్ స్థిరత్వం స్పష్టమైంది. 42వ ఓవర్‌లోని మూడో, నాలుగో బంతులకు విరాట్ కోహ్లీ వరుసగా రెండు సిక్సర్లు బాది భారత్‌కు విజయాన్ని అందించాడు. 296 పరుగుల లక్ష్యాన్ని 50 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి, భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. కోహ్లీ 130 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, రుతురాజ్ గైక్వాడ్ 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విజయంతో కోహ్లీ తన 86వ అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేసుకోవడంతో పాటు, వన్డేలలో 15,000 పరుగులు చేసిన ప్రపంచంలోని రెండవ బ్యాట్స్‌మన్‌గా కూడా నిలిచాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి తన 10వ వన్డే సెంచరీని నమోదు చేశాడు. గిల్ 13 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. తొలి వన్డేలో 8 వికెట్ల విజయం భారత్‌కు సిరీస్ ఆరంభాన్ని విజయవంతంగా మార్చింది. వెస్టిండీస్ 50 ఓవర్లలో 295/7తో పోరాడే స్కోరు నమోదు చేసినా, భారత బ్యాటింగ్ యూనిట్ లక్ష్యాన్ని వేగంగా అధిగమించింది. 300/2తో ఇన్నింగ్స్ ముగించడంతో మ్యాచ్ ఫలితం స్పష్టమైంది.

## బంగారం ధరల్లో ఊహించని మార్పు



బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 23వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.

## పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్.. ఒకేసారి అకౌంట్లోకి రూ.10 లక్షలు..




దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీని వల్ల కొత్తగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు దక్కనున్నాయి. చివరిసారిగా 2014లో రూ.7500 నుంచి రూ.15 వేలకు పీఎఫ్ శాలరీ లిమిట్ పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత ఒకేసారి రూ.10 వేలు పెంచి రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంతో రూ.25 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా పీఎఫ్ పరిధిలోకి రానున్నారు. వారికి కూడా పెన్షన్, జీవిత బీమా ప్రయోజనాలు లభించనున్నాయి. అయితే పీఎఫ్ వేతన పరిమితి పెరగడం వల్ల ఉద్యోగులకు ఏయే లాభాలు ఉంటాయనే విషయాలు ఇప్పుడు చూద్దాం. బీమా సౌకర్యం రూ.10 లక్షలకు పెరుగుతుందా..?

పీఎఫ్ శాలరీ లిమిట్ రూ.25 వేలకు పెంచేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. అయితే దీని వల్ల పెన్షన్లు, బీమా పరిమితి కూడా పెరిగే అవకాశముంది. పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి 60 ఏళ్ల తర్వాత ప్రతీ నెలా పింఛన్ అందుతుంది. ఈ పింఛన్ ఎంత అందుతుందనేది మీ శాలరీని బట్టి ఉంటుంది. శాలరీ ఎక్కువ ఉంటే పెన్షన్ సొమ్ము ఎక్కువ అందుతుంది. ఇప్పుడు శాలరీ లిమిట్‌ను పెంచడం వల్ల పెన్షన్ సొమ్ము కూడా ఆటోమేటిక్‌గా పెరగనుంది. దాదాపు 67 శాతం వరకు పెన్షన్ సొమ్ము పెరిగే అవకాశం ఉంది. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందిస్తోంది. ప్రస్తుతం దీని పరిమితి రూ.7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ.10.50 లక్షలకు పెరుగుతుందని అంచనా. ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిన ర్వాత దీనిపై స్పష్టత రానుంది.

పెన్షన్ కూడా పెరిగే అవకాశం

ప్రస్తుతం ఉన్న రూ.15 వేల పరిమితి ఆధారంగా బీమా పరిమితిని నిర్ణయిస్తున్నారు. ఇప్పుడు రూ.25 వేలకు పెరగడం వల్ల బీమా సొమ్ము కూడా పెరుగుతుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు మరణిస్తే కనీసం రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు కుటుంబసభ్యులకు అందుతుంది. అదే విధంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. జీతంను బట్టి

## మహిళలు ఎక్కువగా కొనే ఈ వస్తువు డీమార్ట్‌లో ఎందుకుండదు.. ఈ సీక్రెట్ తెలిస్తే..

నిత్యావసర సరుకులు, కిరాణా సామాగ్రి నుంచి బట్టల వరకు బడ్జెట్ ధరల్లో కొనుగోలు చేయాలంటే సామాన్యులకు గుర్తొచ్చే తొలి పేరు డీమార్ట్. గ్రాసరీస్, డిటర్జెంట్లు, కిచెన్ వేర్ నుంచి సాధారణ టీ-షర్టులు, నైటీల వరకు అన్నీ లభించే ఈ మెగా స్టోర్‌లో ఒక వస్తువు మాత్రం అస్సలు కనిపించదు. అది ఏంటంటే.. చీరలు .. మీరు సరిగ్గా గమనిస్తే దాదాపు ఏ బ్రాంచ్‌లోనూ చీరల కౌంటర్లు ఉండవు. దేశంలో అతిపెద్ద రిటైల్ నెట్‌వర్క్ కలిగిన డీమార్ట్, భారతీయ సంస్కృతిలో భాగమైన చీరల విక్రయానికి ఎందుకు ప్రాధాన్యత ఇవ్వదు? దీని వెనుక బలమైన రిటైల్ మేనేజ్‌మెంట్ వ్యూహం దాగుంది.

వేగంగా అమ్ముడవ్వడం

డీమార్ట్ ప్రైమరీ ఫోకస్ ఎప్పుడూ ఫాస్ట్ మూవింగ్ వస్తువులపైనే ఉంటుంది. స్టాక్ ఎంత త్వరగా షెల్ఫ్ ఖాళీ చేసి క్యాష్‌గా మారితే డీమార్ట్‌కు అంత లాభం. చీరలు ఆ కేటగిరీ కిందకు రావు. ఒక చీర అమ్ముడవ్వడానికి




వారాలు, ఒక్కోసారి నెలల సమయం పట్టొచ్చు.

కస్టమర్ సెలెక్షన్ ప్రాసెస్

సాధారణ బట్టలు లేదా వస్తువులను కస్టమర్లు నేరుగా చూసి ట్రాలీలో వేసుకుంటారు. కానీ చీరల కొనుగోలు ప్రక్రియ వేరు. మడతలు తీసి చూడటం, శరీరంపై వేసుకుని చెక్ చేసుకోవడం, కలర్ మ్యాచ్ చేయడం వంటివి ఉంటాయి. దీనికి ప్రత్యేకంగా సేల్స్ సిబ్బంది ఉండాలి. ఇది డీమార్ట్ తక్కువ ఖర్చుల విధానానికి పూర్తి విరుద్ధం.

రకరకాల డిజైన్లు -- డెడ్ స్టాక్ భయం

చీరల్లో వందల రకాల క్లాత్‌లు, డిజైన్లు, ఫ్యాషన్ పోకడలు ఉంటాయి. ఈ సీజన్‌లో ట్రెండ్‌గా ఉన్న మోడల్ వచ్చే సీజన్‌కు పాతబడిపోతుంది. అమ్ముడవకుండా మిగిలిపోయే దుస్తుల వల్ల వచ్చే నష్టాన్ని డీమార్ట్ అస్సలు భరించదు. ఫ్లోర్ స్పేస్ వ్యాల్యూడీమార్ట్‌లో ప్రతి చదరపు అడుగు స్థలానికి ఒక నిర్దిష్టమైన రెవెన్యూ టార్గెట్ ఉంటుంది. చీరల స్టాక్‌ను విస్తారంగా ప్రదర్శించడానికి ఎక్కువ స్థలం కేటాయిస్తే, ఆ స్థలంలో వచ్చే రాబడి తగ్గిపోతుంది. అదే స్థలంలో నిత్యావసరాలు పెడితే నిమిషాల్లో అమ్ముడవుతాయి. రిటైల్ వ్యాపారంలో ఏది అమ్మాలి అనేదాని కంటే తమ బిజినెస్ మోడల్‌కు సరిపడనిదాన్ని ధైర్యంగా దూరం

మంగళవారం,
సెప్టెంబర్ 29 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం





# అప్పుడు అందంగాలేనని నో చెప్పారు.

సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంత ఈజీ కాదు. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో అందం, గ్లామర్, లుక్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుంది. దీంతో కెరీర్ ప్రారంభంలో చాలామంది నటీమణులు ఎన్నో తిరస్కరణలు, విమర్శలు, అవమానాలను ఎదుర్కొంటారు. అయితే అలాంటి మాటలనే స్ఫూర్తిగా తీసుకుని తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లు కూడా చాలామందే ఉన్నారు. అలాంటి వారిలో ఒకరు శోభిత ధూళిపాళ్ల.మోడలింగ్ నుంచి సినీ రంగంలోకి వచ్చిన శోభిత.. తన అందం, నటన, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. శోభిత తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంటూ.. ఓ ప్రముఖ బ్రాండ్ యాడ్ కోసం ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనను ఎంపిక చేయలేదని తెలిపారు. తాను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి కనీసం బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా తీసుకోలేదని ఆమె అన్నారుమోడలింగ్ నుంచి సినీ రంగంలోకి వచ్చిన శోభిత.. తన అందం, నటన, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. శోభిత తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంటూ.. ఓ ప్రముఖ బ్రాండ్ యాడ్ కోసం ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనను ఎంపిక చేయలేదని తెలిపారు. తాను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి కనీసం బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా తీసుకోలేదని ఆమె అన్నారుతనను ఒకప్పుడు తిరస్కరించిన అదే బ్రాండ్‌కు కొన్నేళ్ల తర్వాత బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసే అవకాశం శోభితకు లభించింది. ఈ విషయాన్ని ఆమె గతంలో ఎంతో ఆనందంగా పంచుకున్నారు. "అప్పుడు నన్ను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా ఎంపిక చేయలేదు. కానీ మూడేళ్ల తర్వాత అదే బ్రాండ్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా సైన్ చేశాను" అంటూ తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు.తనను ఒకప్పుడు తిరస్కరించిన అదే బ్రాండ్‌కు కొన్నేళ్ల తర్వాత బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసే అవకాశం శోభితకు లభించింది. ఈ విషయాన్ని ఆమె గతంలో ఎంతో ఆనందంగా పంచుకున్నారు. "అప్పుడు నన్ను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా ఎంపిక చేయలేదు. కానీ మూడేళ్ల తర్వాత అదే బ్రాండ్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా సైన్ చేశాను" అంటూ తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు.అంతేకాదు.. ప్రముఖ బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌తో కలిసి షాంపూ యాడ్‌లో నటించే అవకాశం కూడా తనకు లభించిందని శోభిత తెలిపారు. ఒకప్పుడు తనను తిరస్కరించిన పరిస్థితుల నుంచి అదే స్థాయికి ఎదగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. మోడలింగ్ రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న శోభిత.. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టారు. తెలుగు సినిమా గూఢచారితో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది.అంతేకాదు.. ప్రముఖ బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌తో కలిసి షాంపూ యాడ్‌లో నటించే అవకాశం కూడా తనకు లభించిందని శోభిత తెలిపారు. ఒకప్పుడు తనను తిరస్కరించిన పరిస్థితుల నుంచి అదే



# బాబోయ్.. మిరపకాయ్ హీరోయిన్ ఎంత మారిపోయింది

మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ప్రత్యేకంగా గుర్తుండిపోయే చిత్రాల్లో 'మిరపకాయ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2011లో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. రవితేజ తనదైన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకోగా.. ఈ సినిమాలో రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. 'మిరపకాయ్' తర్వాత దీక్షా సేథ్‌కు తెలుగులో మరిన్ని అవకాశాలు వచ్చాయిఅంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే కెరీర్‌లో ఎక్కువ కాలం కొనసాగకుండా క్రమంగా సినిమాలకు దూరమైంది. తెలుగులో ఆమె చివరిగా 'రెబెల్' సినిమాలో కనిపించింది. అనంతరం హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే 2017 తర్వాత దీక్షా సేథ్ సినిమాల్లో పెద్దగా కనిపించలేదు. కొత్త ప్రాజెక్టులకు సైన్ చేస్తున్నట్లు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేకపోవడంతో.. ఆమె పూర్తిగా నటనకు దూరంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.అంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే

# కొండగట్టు అంజన్నను దర్శించుకుని.. హనుమాన్ దీక్షను స్వీకరించిన హీరో వరుణ్ తేజ్



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం (సెప్టెంబర్ 27) కొండగట్టు అంజన్న దేవాలయానికి వెళ్లిన అతను అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు వరుణ్ కు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే దర్శనానంతరం అతనికి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. కాగా వరుణ్ తేజ్ తో పాటు కొరియన్ కనకరాజు సినిమా దర్శకుడు మేర్లపాక గాంధీ, ప్రముఖ హాస్య నటుడు సత్య కూడా అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా ఈ ముగ్గురి కాంబినేషన్ లో ఇటీవలే కొరియన్ కనకరాజు అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 7న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ముఖ్యంగా వరుస పరాజయాలతో సతమతమవుతోన్న వరుణ్ కు ఒక బిగ్ రిలీఫ్ ఇచ్చింది. అలాగే డైరెక్టర్ మేర్లపాక గాంధీకి కూడా ఈ మూవీ ఒక మంచి సాలిడ్ హిట్ అందించింది. ఇక ఎప్పటిలాగే కమెడియన్ సత్య తనదైన నటనతో అదరగొట్టాడు. ఈ నేపథ్యంలో ముగ్గురూ కలిసి ఒకేసారి కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ దీక్షను స్వీకరించారు.కాగా థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన కొరియన్ కనకరాజు సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఇక కొరియన్ కనకరాజు తర్వాత బరి అనే సినిమా చేయనున్నాడు వరుణ్ తేజ్. కమిటీ కుర్రాళ్లు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ యదు వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కనుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక స్వయంగా



# ఆదర్శ కుటుంబం నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం'. ఈ సినిమాకు 'హౌస్ నెంబర్ 47' అనేది ట్యాగ్ లైన్‌గా వ్యవహరిస్తోంది. వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు , అభిమానుల్లో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. అందులో భాగంగా ఈ చిత్రం నుండి మొదటి పాట అయిన 'నారాయణమ్మ' సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పాట సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.
రామజోగయ్య శాస్త్రి అందించిన అర్థవంతమైన సాహిత్యం, ప్రభ , రామ్ ఆలపించిన తీరు, అలాగే థమన్ కంపోజ్ చేసిన బాణీలు ఈ పాటను పర్ఫెక్ట్ ఫ్యామిలీ మెలోడీగా నిలబెట్టాయి. ఈ సినిమాలో వెంకటేష్ సరసన కథానాయికగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. అలాగే నారా రోహిత్, నివేదా పేతురాజ్, పూజిత పొన్నాడ, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చిన్నబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'ఆదర్శ కుటుంబం' చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విజయాన్కి సిద్ధమవుతోంది. ప్రమోషన్ల భాగంగా వచ్చిన ఈ మొదటి పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచింది.



# రణబాలి నుంచి క్రేజీ అప్డేట్.. నాలుగు ఎపిసోడ్స్‌తో డాక్యుమెంట్ సిరీస్..

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంట నటిస్తున్న తాజా పిరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా విజయదశమి కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన 'ఎందయ్యా సామి' పాట మంచి ఆదరణ పొందిన నేపథ్యంలో, మేకర్స్ సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీని తెరపైకి తెచ్చారు.సాధారణంగా సినిమాల ప్రమోషన్లు అంటే టీజర్లు, ట్రైలర్లు, సాంగ్స్‌కే పరిమితమవుతాయి. కానీ 'రణబాలి' టీమ్ దానికి భిన్నంగా ఆలోచించి 'రణబాలి: నెవర్ ఫర్గెట్ – ది ట్రూత్' పేరుతో నాలుగు ఎపిసోడ్ల ప్రత్యేక డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రకటించింది. దాదాపు రెండేళ్ల పాటు లోతైన పరిశోధన చేసి, చరిత్ర పుటల్లో కనుమరుగైపోయిన 150 సంవత్సరాల క్రితం నాటి నిజాలను వెలికితీయడమే ఈ డాక్యుమెంటరీ ముఖ్య ఉద్దేశమని చిత్రబృందం తెలిపింది. సాధారణంగా సినిమాల ప్రమోషన్లు అంటే టీజర్లు, ట్రైలర్లు, సాంగ్స్‌కే పరిమితమవుతాయి. కానీ 'రణబాలి' టీమ్ దానికి భిన్నంగా ఆలోచించి 'రణబాలి: నెవర్ ఫర్గెట్ – ది ట్రూత్' పేరుతో నాలుగు ఎపిసోడ్ల ప్రత్యేక డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రకటించింది. దాదాపు రెండేళ్ల పాటు లోతైన పరిశోధన చేసి, చరిత్ర పుటల్లో కనుమరుగైపోయిన 150 సంవత్సరాల క్రితం నాటి నిజాలను వెలికితీయడమే ఈ డాక్యుమెంటరీ ముఖ్య ఉద్దేశమని చిత్రబృందం తెలిపింది."మనకు చెప్పబడిన చరిత్ర ఒకటైతే.. నిజంగా జరిగిన దారుణం మరొకటి" అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్‌ను యూట్యూబ్‌లో ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నారు. ఈ సిరీస్‌లోని 4 ఎపిసోడ్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎపిసోడ్ 1: 'ది ఫామైన్ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 28): బ్రిటీష్ పాలనలో జరిగిన కృత్రిమ కరువు , మానవ నిర్మిత విధ్వంసంపై ఆధారపడి ఉంటుంది."మనకు చెప్పబడిన చరిత్ర ఒకటైతే.. నిజంగా జరిగిన దారుణం మరొకటి" అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్‌ను యూట్యూబ్‌లో ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నారు. ఈ సిరీస్‌లోని 4 ఎపిసోడ్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎపిసోడ్ 1: 'ది ఫామైన్ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 28): బ్రిటీష్ పాలనలో జరిగిన కృత్రిమ కరువు , మానవ నిర్మిత విధ్వంసంపై ఆధారపడి ఉంటుంది.ఎపిసోడ్ 2: 'ది హిస్టరీ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 30): నాటి సమాజం ఎదుర్కొన్న పరిస్థితులు , పరిణామాలను వివరిస్తుంది. ఎపిసోడ్ 3: 'ది మెన్ వి ఫర్గోట్' (అక్టోబర్ 2): తెల్లదొరల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మరుగునపడిన వీరుల కథనం. ఎపిసోడ్ 4: 'ది లాస్ట్ లోడ్': దీనికి సంబంధించిన తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.

# వెంకీ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ఆదర్శ కుటుంబం విడుదల వాయిదా



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల ఎంటర్‌టైనర్ మరో వారం ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న భారీ వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం --ూఖ47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.
ప్రేక్షకులకు సంపూర్ణ వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర విడుదలను వారం రోజుల పాటు వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో వెంకటేష్ పాత్రను పరిచయం చేస్తూ.. హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.
త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224